# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 10 నవంబర్ 2024 , పేజీలు 07




# సమగ్ర కుటుంబ సర్వే

## ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

- ◆ అన్ని వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకోవడానికి
- ◆ వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలి
- ◆ జిల్లా కలెక్టర్లు అధికారులకు మార్గనిర్దేశం చేయాలి
- ◆ పర్యవేక్షకులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రక్రియను పర్యవేక్షించాలి
- ◆ సర్వే ప్రక్రియ ఉద్దేశం ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలి
- ◆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

2 లో





# ఫ్లెక్సీ రాజకీయాలకు



# ముగింపు ఎప్పుడు?

బోథ్ నియోజకవర్గ రాజకీయాలు ఒక్క సారిగా వేడెక్కాయి. ఎన్నికల నేపథ్యంలో జరిగే పోటా పోటీ తత్త్వలు, భావాలు నాయకులలో దర్శనమిస్తున్నాయి.బోథ్ నియోజకవర్గంలో ప్రజలు రాజకీయ నాయకుల ప్రతిస్పర్ధల మధ్య ఏది సత్యం ఏది అసత్యం అంటూ సతమతమౌతున్నారు. ( వివరాలు ...2లో )

సమగ్ర కుటుంబ సర్వే

## పకడ్బందీగా చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా శనివారం నుండి ప్రారంభమయ్యే ప్రశ్నావళి సేకరణ పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభమయ్యే ప్రశ్నావళి సేకరణలో నోడల్ అధికారులు ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. సూపర్వైజర్లపై, ఎన్యుమరేటర్లపై



ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. రోజువారీగా పూర్తిచేసే వివరాలను సాయంత్రం 6 గంటల లోపు అందజేయాలన్నారు. ఎక్కడైనా తప్పు జరిగితే వెంటనే దానిని సవరించేలా పనిచేయాలని కప్పిపుచ్చేలా పనిచేయకూడదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వే జిల్లాలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాల్సిన బాధ్యత నోడల్ అధికారులపై ఉంటుందన్నారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ప్రతిరోజు సర్వే చేయాలని సూచించారు. ఎన్యుమరేటర్లు రోజువారీగా చేసిన సర్వేకు సంబంధించిన పేపర్లు ప్రతిరోజు ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాల్సిన అవసరం లేదని అదే సందర్భంలో సూపర్వైజర్లు వాటిని తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే పట్ల ప్రజల్లో ఏమైనా అపోహలు ఉంటే వాటిని తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలి - కలెక్టర్ రాజర్షిషా



2 లో

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని

## పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శనివారం నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నవంబర్ 08, 09 (అనగా శని, ఆదివారాలు) న అన్ని పోలింగ్ బూత్ లలో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరుగా నమోదు, పేరు, చిరునామా, తదితర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే తమ అభ్యంతరాలను అధికారులకు ఆధారాలతో తెలుపవచ్చునన్నారు. జనవరి 01, 2025 నాటికి 18 ఏండ్లు నిండబోవు యువతి యువకులు ఫారం నెంబర్ 6 తో ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చునన్నారు. కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేయుటకు ఫారం-6, ఓటరు జాబితాలో అభ్యంతరాలకు ఫారం-7, జాబితాలో మీ చిరునామా, సవరణలు చేయుటకు ఫారం-8 ద్వారా నమోదు చేసుకోవచ్చని



తెలిపారు.అంతకుముందు పాఠశాలను పరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులకు, ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు అందించాలని, మరుగుదొడ్లకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రత్న కళ్యాణి, బూత్ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

◆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మంచిర్యాల ప్రతినిధి,09నవంబర్ , సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జి.హెచ్.ఎం.సి. కమీషనర్ ఇలంబర్తి, ప్రణాళిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో రాష్ట్రంలోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన, అన్ని వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకొని అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేందుకు సర్వే చేపట్టబడుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి జిల్లాలో ఇండ్ల జాబితాల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, ఎన్యుమరేషన్ బ్లాక్‌లో కేటాయించిన ప్రకారం సర్వే నిర్వహించాలని, ప్రతి 10 ఎన్యుమరేషన్ బ్లాక్‌లకు డాటా సేకరణ పర్యవేక్షించేందుకు ఒక సూపర్‌వైజర్‌నునియమించడం జరుగుతుందని, ఎన్యుమరేటర్ సేకరించిన వివరాలలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంపిక చేసుకొని ఆ ఇండ్లను సూపర్‌వైజర్లు సందర్శించి వివరాలను పున: పరిశీలించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లకు సర్వేకు అవసరమైన ప్రతి సామాగ్రిని సమకూర్చాలని, సర్వే వారంలో కుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన సర్వే బృందాలకు సిపిఓ నోడల్ అధికారిగా వ్యవహరించాలని, మైనర్ సమస్యలు జిల్లా, రాష్ట్రస్థాయికి తెలియజేయాలని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్‌లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వే సమయంలో కుటుంబంలో ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు రేషన్ కార్డు అందుబాటులో ఉంచుకునేలా తెలియజేయాలని, ఇంటి నంబర్, ఇంటి యజమాని పేరు ఇతర వివరాలు సేకరించిన అనంతరం స్టిక్కర్‌ను అట్టి ఇంటి గోడపై అతికించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అధికారులకు మార్గనిర్దేశం చేయాలని, పర్యవేక్షకులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సర్వే ఉద్దేశ్యం ప్రజలకు అవగాహన కల్పించాలని, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. సర్వే ప్రక్రియ ఉద్దేశం ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్, కేబుల్ మీడియాల ద్వారా ప్రజలకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే గురించి ప్రజలందరికీ తెలిసే విధంగా హోర్డింగులు ఏర్పాటు చేయాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి అధికారులతో సర్వే ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని, జిల్లాలోని ప్రతి ఇంటి నుండి కుటుంబ సభ్యుల వివరాలు తప్పనిసరిగా సేకరించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయినందున ఎన్యుమరేటర్లకు సర్వే ఫారములు కొరత లేకుండా అందజేయాలని, డాటా ఎంట్రీ కేంద్రాలు పూర్తి వసతులతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అంగన్వాడి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, సూపర్వైజర్లు, పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ రాజకీయాలకు ముగింపు ఎప్పుడు?

### - అభివృద్ధికి ఆరంభం ఎప్పుడు?

### బోథ్ ప్రజలకు కావాల్సింది....

బోథ్‌లోని ప్రజలు తమ ఆకాంక్షలను వ్యక్త పరుస్తూ నియోజకవర్గంలో జరగాల్సిన అభివృద్ధి గురించి ఎన్నో సార్లు గత ప్రభుత్వాలకు మోర పెట్టుకున్న వినే నాథుడే కరువాయ్యడు. గత ఏమ్మెల్యే నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచలేదన్న మాట అందరి నోటా ఉంది. బోథ్ ప్రజలు పలు మార్లు అగ్నిమపాక కేంద్రం కోసం ప్రభుత్వాల పట్ల అసంతృప్తి వ్యక్త పరిచారు. ఇప్పుడున్న ప్రభుత్వాలైన అగ్నిమపాక కేంద్రం ఏర్పారుస్తాయా అంటే ప్రశ్నకు సమాధానం లేదంటున్నారు ప్రజలు.

### ఫ్లెక్సీ రాజకీయాలు...

నియోజకవర్గంలో అనేక చోట్లలో బి ఆర్ యస్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్, కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ఫ్లెక్సీలు దర్శనమిస్తుంటాయి. శుక్రవారం రోజున బోథ్ మండలం లోని ఒక పెళ్ళికి హాజరైన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ తిరుగు ప్రయాణంలో తన అనుచరులుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం రోజునే కావాలని ఏమైల్యే దగ్గరుండి తమ ఫ్లెక్సీ తీయించినట్టు అడే గజేందర్ ఆరోపించారు. నియోజకవర్గంలో అనిల్ జాధవ్ దిష్టి బొమ్మలు దహనము చేశారు.

అప్పటికే గత కొన్ని సంవత్సరాలుగా బి ఆర్ యస్ పార్టీ వారు తమ ఫ్లెక్సీ ఆదే స్థానంలో పెట్టామన్నారు. ప్రజలమధ్య ఏమైల్యే పై భిన్నభిప్రాయాలు కలిగించడానికే కొందరు నాయకులు మూర్ఖత్వ ప్రకటనలు చేస్తున్నారని బి ఆర్ యస్ నాయకులు అంటున్నారు. బోథ్ ఏమైల్యే అనిల్ జాధవ్ ఫ్లెక్సీ పై ఆడే గజేందర్ ఫ్లెక్సీ చుసిన అనిల్ జాధవ్ అభిమానులు, బి ఆర్ యస్ నాయకులు ఆడే గజేందర్ ఫ్లెక్సీని తొలగించారని వాస్తవాలు అవస్తవాలు నియోజకవర్గంలో చక్కర్లు కొడుతున్నాయి.

బోథ్ ప్రజల మేలుకోరుకునే నాయకుడేవరో అర్ధం కానీ పరిస్థితి లో ఉన్నారు. బోథ్ అభివృద్ధి జరిగేది ఎప్పుడని రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు. విద్య, వైద్యం కనబడుట లేదా రోడ్లకున్న దుస్థితి మిమ్మల్ని కదలించలేదా? సామాన్యుని ఇంటి కల నెరవేరదెప్పుడు? నియోజకవర్గనికి అగ్నిమాపక కేంద్రం వచ్చేదెప్పుడు? రైతు భరోసా ఎక్కడ అని కాంగ్రెస్ నాయకులను అంతర్జాలా మధ్యామల ద్వారా ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు వంద రోజుల్లో పూర్తి చేస్తామన్నా హామీల మాట ఎక్కడనికి నియోజకవర్గ ప్రజలు సాంఘిక మధ్యామాలలో అసహనం వ్యక్త పరుస్తున్నారు.

## భారీగా దేశిదారు పట్టివేత

**కౌటాల,సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా తరలిస్తున్న దేశదారును కౌటాల పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్రలో గడిచిరోలి జిల్లాలో మద్యపాన నిషేధం కలదు అలాగే చంద్రపూర్ జిల్లాలో మద్యపానం నిషేధం లేదు మహారాష్ట్రలో ఎలక్షన్ కోడ్ నడుస్తున్నందున, మన రాష్ట్రానికి చెందిన చింతలమాలపల్లి మండలం గూడెం గ్రామనివాసి పర్వతాల ప్రవీణ్ , తుమ్మిడిహెట్టి గ్రామానికి చెందిన ఒడిల ప్రకాష్ ,గూడెం గ్రామంకు చెందిన ఆటో డ్రైవర్ అగాడి కొండయ్యలు చంద్రపూర్ జిల్లా, బంగారీ తర్పిడికి వెళ్లి అక్కడ దేశిదారు మద్యం కొనుగోలు చేసుకుని రోడ్డు మార్గానా వస్తే పోలీసు చెక్ పోస్టులు ఉన్నాయని అట్టి మద్యంను పడవ సహాయంతో నది మార్గాన తుమ్మిడి హెట్టి గ్రామం కు తరలించి అక్కడి నుండి ఆటో ద్వారా గూడెం బ్రిడ్జి మార్గంలో గడ్చిరోలి జిల్లాలో అహేరికి తీసుకువెళ్లి అధిక ధరలకు అమ్ముకొని లాభాలను సమానంగా పంచుకోవాలనే దురుద్దేశంతో తీసుకొని వెళు తుండగా తుమ్మిడి హెట్టి పరిసర ప్రాంతంలో కౌటల ఎస్ఐ మధుకర్ , సిబ్బంది పట్టుకున్నారు. వారి వద్ద నుండి ఒక ఆటో టిఎస్ 01 యుబి 1406,20 పెట్టెలా దేశదారు మద్యం,దీని విలువ రూ. 1,80,000 ఉంటుంది. వీటిని కౌటల ఎస్ఐ మధుకర్ ,సిబ్బంది వారు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ముత్యం రమేష్,ఎస్ఐ మధుకర్,సిబ్బంది పాల్గొన్నారు.




సర్పంచుల పెండింగ్ బిల్స్

## డిసెంబర్ నెలాఖరుకు ఇవ్వాలి

### - మాజీ సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర జేపసీ సహాయ కార్యదర్శి రాజేందర్

**ముధోల్, నవంబర్ 9,సూర్య మేజర్ న్యూస్**

సర్పంచుల పెండింగ్ బిల్లులు డిసెంబర్ 2024 లోపు అందజేయాలని బీసీ సంక్షేమ రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మినిస్టర్ క్యాంపు ఆఫీసులో కలిసి తెలంగాణ రాష్ట్ర ఈసర్పంచుల సంఘం జేఏసీ తరపున మాజీ సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర జేఏసీ సహాయ కార్యదర్శి వెంకటాపూర్ రాజేందర్ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రాష్ట్ర సర్పంచ్ సంఘ ప్రతినిధులను చర్చలకు పిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా డబ్బులను సమకూర్చి విధులు నిర్వహించామన్నారు. వ్యక్తిగత జీవితంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సర్పంచ్ పదవి కాలం గడిచి ఎనిమిది నెలల అయిన సర్పంచులు చెల్లించాల్సిన బిల్లులపై ఎటువంటి స్పష్టత లేదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించనట్లైతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న 12769 గ్రామాల సర్పంచులు,వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల జేఏసీ అధ్యక్షులుసుర్వి యాదయ్య గౌడ్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలి

### - కలెక్టర్ రాజర్షిషా

**గుడిహత్నూర్,నవంబర్ 9, మేజర్ సూర్య న్యూస్:**

ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే కార్యక్రమాన్ని సమగ్ర కుటుంబ సర్వేను లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ రాజర్షిషా అన్నారు శనివారం మండలంలోని తోషం గ్రామపంచాయతీలోని 8 వార్డుఇన్కర్ గూడ కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను ఎంపీడీవో తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను ప్రరిశీలించారు తమ కేటాయించిన సర్వే విధులను ప్రతి ఒక్కరు సక్రమంగా నిర్వహించాలని నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలన్నారు ఆయన వెంట ఎంపీడీవో మహమ్మద్ హై పంచాయతీ సెక్రెటరీ పురుషోత్తం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పాఠశాలను తనిఖీ చేసిన ట్రైనీ కలెక్టర్

**ఉట్నూర్,నవంబర్ 9, మేజర్ సూర్య న్యూస్:**

ఉట్నూర్ మండలంలోని పులిమడుగు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఎంపియూపీఎస్ పాఠశాలను శనివారం ఆదిలాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్య ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులని వివరాలు అదిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేసారు. అనంతరం విద్యార్థులను పలుప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. అయన మాట్లాడుతు.. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించే నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు సుఖేందర్, చౌహాన్ బాబా టైగర్ పాల్గొన్నారు.



### కుటుంబ సర్వే కార్యక్రమంలో
## పాల్గొన్న కలెక్టర్ కుమార్ దీపక్

**శ్రీరాంపూర్, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పతిష్టపకంగా ఏర్పాటు చేసిన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమములో భాగంగా శనివారం నస్పూర్ మున్సిపాలిటీ లో 5,6,17 వార్డులలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పర్యవేక్షించి, సర్వే లో ఎటువంటి తప్పులు



చేయకుండా ఎనిమీరేటర్స్, అందరూ జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ చిట్యాల సతీష్,ఎనిమీరేటర్స్,మున్సిపల్ వార్డు ఆఫీసర్స్,తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లిలో ఎస్ జీ ఎఫ్ ఆద్వర్యంలో
## 62వ రాష్ట్ర సాఫ్టాల్ పోటీలు ప్రారంభం

**బెల్లంపల్లి, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాల గంగాధర్ తిలక్ క్రీడా మైదానంలో స్కూల్ జేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన 62 వ బాల, బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసీపి ఏ రవికుమార్,బెల్లంపల్లి ఆర్డీవో పి హరికృష్ణ లు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం పోరాడాలన్నారు. క్రీడలు క్రమశిక్షణతో



పాటు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ బొంకూరు బాబురావు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణం క్రీడాకారులకు నిలయమన్నారు.రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల నుంచి 360 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. కాగా ప్రారంభ మ్యాచ్ ఆదిలాబాద్- రంగారెడ్డి బాలురు, హైదరాబాద్- నిజామాబాద్ బాలికల జట్లు తలపడ్డాయి. ఈ పోటీలు రెండు రోజులపాటు జరుగుతాయి అన్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య, ఈ పోటీల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రామ్మోహన్, బండి రవి, ఎండి యాకూబ్, గాజుల శ్రీనివాస్, స్వామి, సంతోష్ శ్రీనివాస్ రెడ్డి,ఎం డీ చాంద్ పాషా, ఎస్ కె రాజ్ మహ్మద్ , కోచ్ యాదగిరి గేమ్స్ సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక సర్వే పరిశీలన

**బోథ్, నవంబర్ 9,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా న్ సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కులగణలో భాగంగా శుక్రవారం బోథ్ మండలంలోని ధన్నూరు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఇండ్ల జాబితా నమోదు హౌస్ హెూల్డింగ్ కార్యక్రమం చేపడుతున్న తీరును సూపర్వైజర్లు ఎంపీడీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ప్రభు ఐకెపి ఎపిఎం మాధవ్ పరిశీలించారు. గ్రామపంచాయతీ పరిధిలో గ్రామం ఆవాసం పేర్లను కోడ్ రూపంలో వార్డ్ నెంబర్ ఇంటి నెంబర్ వీధి పేరు కూడా నమోదు చేయాలని చెప్పడం జరిగింది. ముందు జాగ్రత్తగా ఎటువంటి తప్పులు లేకుండా ప్రతి ఇంటి ఇంటికి స్టిక్కర్ అంటే పెట్టి పూర్తి వివరాలను స్వీకరిపై నమోదు చేయాలని ఎనిమినేటర్లకు వివరించడం జరిగింది. ఈ సర్వే కార్యక్రమంలో సూపర్వైజర్లు ప్రభు ఐకెపి ఎపిఎం మాధవ్ పంచాయతీ సెక్రెటరీ శిరీష ఎనిమిరేటర్లు మహేందర్ సతీష్ సంగీత ఉపాధ్యాయులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం

**తలమడుగు నవంబర్ 9 సూర్య మేజర్ న్యూస్:**

బోథ్ ఎక్స్ రోడ్డు సమీపంలో సీఎం రేవంత్ రెడ్డి ప్లెక్సీ చించేయడంతో దానికి నిరసనగా శనివారం తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో గల అంతర్ రాష్ట్ర రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దిష్టి బొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించారు. కాగా దాన్ని ఆపేందుకు



వచ్చిన పోలీసులతో కాంగ్రెస్ నాయకులకు తోపులాట చోటు చేసుకుంది ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా చిన్నపాటి అలజడి రేపింది. మాజి జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉండి సీఎం ప్లెక్సీలు చించుతుంటే చూస్తూ ఎవరు ఊరుకోరని రాబోయే రోజుల్లో ఇలాగే సీఎంపై ప్రభుత్వంపై ఇలాగ చేస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి, మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నిత్యడి అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న యాదవ్ ప్రవీణ్ రెడ్డి సురేందర్ లక్ష్మన్న పోతయ్య కార్యకర్తలు ఉన్నారు.

### భూమి భుక్తి కోసం
## పోరాడిన వీరుల ఆశయాలను ఆచరించాలి

**జన్నారం, నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

భూమి భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకోవాలని సిపిఎంఎల్ మాస్ లైన్




ప్రజాపంత మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజు అన్నారు. శనివారం జన్నారం మండలం చింతగూడలో అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పోరాటంలో అమరులైన వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాడి దేవరాజు మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం సమ సమాజ స్థాపన కోసం పోరాడి అమరులైన నాయకుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు పురం శెట్టి బాపు, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి రమా, నాయకులు రజిత, మల్లేష్, పోసవ్వ, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి యోగాసన పోటీలకు
## జియర్ గురుకుల విద్యార్థి

**కడెం,నవంబర్ 9,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం అల్లంపల్లి గ్రామంలోని జీయర్ గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థి బి.శశివర్ధన్ జాతీయస్థాయి




యోగాసన పోటీలకు ఎంపికయ్యారని, జీయర్ గురుకుల పాఠశాల హెచ్ఎం చక్రధరి తెలిపారు.వరంగల్లో ఈ నెల 7న జరిగిన 17 సంవత్సరాలలోపు బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో అల్లంపల్లి జీయర్ గురుకుల పాఠశాల చెందిన బి శశివర్ధన్ పాల్గొని ప్రత్యేక ప్రతిభ కనబరిచి, రెండవ స్థానంలో నిలిచి జాతీయస్థాయి యోగాసన పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.జాతీయ స్థాయి యోగాసన పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థి శశివర్ధన్‌ను పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులు, పోషకులు, గ్రామస్తులు అభినందించారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**లక్షెట్టిపేట,నవంబర్9,సూర్య మేజర్ న్యూస్**

జెండా వెంకటాపూర్ గ్రామంలో శనివారం. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజు కులస్థుల కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ భూమి పూజ మహెూత్సవ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం



అధ్యక్షుడు, నాయకులు, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని, అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, సంఘం నాయకులు మాట్లాడుతూ, అందరి సహకారంతో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి, ఆలయ నిర్మాణానికి తోడ్పాటు అందించాల్సిందిగా కోరారు. కార్యక్రమానికి సహకరించిన వారందరికీ పెద్దమ్మతల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మామిండ్ల సత్తయ్య, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మల్లేష్, గౌరవాధ్యక్షుడు తూడి నారాయణ, నాయకులు మామిండ్ల రవి, రమేష్, సంఘం గ్రామ యువజన అధ్యక్షుడు మామిండ్ల నరేష్, ఉపాధ్యక్షుడు శేఖర్, నాయకులు మామిండ్ల ప్రేమ్ , సభ్యులు మేడవేని శేఖర్, మహేష్ . పాల్గొన్నారు.

## తిర్యాణిలో మొదలైన సమగ్ర కుటుంబ సర్వే

**తిర్యాణి నవంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలో శనివారం నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. సర్వేను తిర్యాణి ప్రత్యేక అధికారి రమాదేవి, స్థానిక ఎంపీడీవో మల్లేష్, ఏపిఎం సదానందంతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నమని తెలిపారు. పగడ్బందీగా, పట్టిష్ట చర్యలతో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా కుటుంబాలను సర్వే నిర్వహించడం జరిగిందని ఇప్పుడు కుటుంబ సభ్యుల నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మొత్తం మండలంలో 7455.కుటుంబాలు ఉన్నాయని



తెలిపారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలో గాను 159 హబిటేషన్ ఉన్నట్లు తెలిపారు. అంతకుముందు తిర్యాని ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో మొత్తం మొత్తం 56 మంది ఎనుమారటర్స్ ఒక్కొకరికి 24 కుటుంబాలకు సంబంధించిన ఫారం లను అందజేశారు. ఈరోజు ఒక్కొక్క ఎనుమారటర్స్ 8 నుండి 10 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో తిర్యాని పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి వివిధ పంచాయతీల కార్యదర్శులు. ఐకెపి సిబ్బంది గ్రామపంచాయతీ కారోబార్ తిరుపతి.తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ఆరోగ్యం పట్ల

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట లో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను మంచిర్యాల నియోజకవర్గ



శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు విశిష్టమైన చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్య అందించడంతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు చేపట్టి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్పోర్ట్ కోల్పోయిన మండల వాసి

**కడెం,నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని దిల్దర్ నగర్ గ్రామానికి చెందిన మామిడి



వెంకట సత్యనారాయణ బస్సులో ప్రయాణం చేస్తున్న సమయంలో పాస్పోర్ట్ ను కోల్పోవడం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గత నెల ఇరవై ఒకటవ తారికు రోజున హైదారాబాద్ నుండి కడెం బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో మార్గ మధ్యలో ఇ6705163 నంబర్ గల పాస్పోర్ట్ కోల్పోవడం జరిగింది అని తెలిపాడు. ఆరోజు నుండి నేటి వరకు ఎంత వెతికినా పాస్పోర్ట్ దొరకలేదు అని తెలిపాడు. ఎవరికైనా మార్గ మధ్యలో కనపడిన, దొరికిన 9640756694 నంబర్ కి కాల్ చేసి తెలుపగలరు అని కోరాడు.

## పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం

**భైంసా రూరల్,నవంబర్ 09,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం దేగాం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాలను విజన్ సంస్థ వారు కల్పించారు.ఈ కార్యక్రమంలో విజన్ కమ్యూనిటీ మొబిలైజర్ అనురాధ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకున్నట్లయితే 2006 బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.అదేవిధంగా బాలలను పనిలో ఎవరు పెట్టుకోకూడదని చెప్పారు.బాలల హక్కులకు అవరోధం ఏర్పడినప్పుడు1098 కు లేదా 100 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్,ఉపాధ్యాయులు బాజ రెడ్డి, రాజ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.



అర్హత గల ప్రతి ఒక్కరిని

# ఓటరుగా నమోదు చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో అర్హత గల 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఓటర్ నమోదు సవరణల కోసం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ప్రత్యేక ప్రచార దినాల్లో భాగంగా బిఎల్వోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని ఆర్డీవో లోకేశ్వరరావు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా




కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తిని ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. దీనికోసం శని ఆదివారాల్లో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కోసం ఫామ్-6, అభ్యంతరాలకు ఫామ్-7, సవరణలకు ఫామ్-8 ద్వారా చేయడం జరుగుతుందని, 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు. ఎస్ ఎస్ ఆర్ 2024 పై ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి జిల్లా లో పర్యటించి పలు సలహాలు సూచనలు చేశారని ప్రతి అధికారి బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

మాలల మహాపాదయాత్ర

# పోస్టర్ల విడుదల

**జన్నారం, నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం డిసెంబర్ 1న హైదరాబాదులో జరగనున్న మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం జన్నారం ప్రెస్ క్లబ్లో మాల సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గజెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ దళితుల్ని కేవలం ఓటు బ్యాంకుగా చూసే కుట్రలకు కొందరు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మాలల జనాభా తక్కువ అని ఒక అసంబద్ధ అశాస్త్రీయమైన లెక్కలు చూపిస్తూ, ప్రభుత్వాలను రాజకీయ నాయకులను చేస్తూ ఒక వర్గం పనిగట్టుకుని సమాజాన్ని తప్పుదారి పట్టిస్తుందని, అలాంటి వారు దళితుల్లో ఒక చీడపురుగుని అన్నారు. భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు అక్టోబర్ 25న మహా పాదయాత్ర చేపట్టడం జరిగిందని 38 రోజులు 300 కిలోమీటర్లు 16 జిల్లాలు 35 నియోజకవర్గాలు మీదుగా డిసెంబర్ 1న హైదరాబాద్ చేరుకుంటుందని, అక్కడ ముగింపు సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభకు మాలలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఈ కార్యక్రమానికి పునాదులు లాంటి వారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు బెంజిమెన్, బండ దేవేందర్, నర్సింగు, మేడ రాజన్న, గరిసె రామస్వామి, పాతకోటి బాలరాజు, దాముఖ కరుణాకర్, మేకల మాణిక్యం, జక్కుల సురేష్, మేడ రాజన్న, సామల లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



# కాన్సర్ వ్యాధిని జయించిన ముధోల్ బాలుడు

## - పరామర్శించిన భోస్లే నారాయణ రావు పటేల్



**ముధోల్, నవంబర్ 9,సూర్య మేజర్ న్యూస్**

అతిభయాంకరమైన బ్లడ్ క్యాన్సర్ వ్యాధిని ముధోల్ బాలుడు జయించాడు. ముధోల్ మండల కేంద్రంలోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సయ్య కుమారుడు బ్లడ్ క్యాన్సర్ వ్యాధి నుండి సురక్షితంగా బయటపడ్డారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్ వ్యాధి చికిత్స కొరకు మాజీ శాశనసభ్యులు, కాంగ్రెస్ ముధోల్ నియోజకవర్గ ఇంచార్జీ భోస్లే నారాయణ రావు పటేల్ ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారని, వ్యాధి నయం కావడంతో మాజీ ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారన్నారు. నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే పరమావధిగా బీఆర్ఎస్ పార్టీ నిలబడుతుంది...ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**బోథ్, 9 సెప్టెంబర్, సూర్య మేజర్ న్యూస్**

రైతులకు మద్దతు ధర తేమ శాతంపై స్వప్న జిన్నింగులో సీసీఐ కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పరాశీలన చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని పత్తి రైతులకు కనీస మద్దతు ధర కల్పించకుండా తేమ శాతంతో వారిని పిక్కుతింటున్న సీసీఐ కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలకు నిరాకరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్.బోథ్ మండల కేంద్రంలోని స్వప్న జిన్నింగులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులతో



కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి జిన్నింగు వరకు బైకుపై వెళ్లి సందర్శించారు. తేమ శాతంతో తాము మోసపోతున్నామని రైతులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి చెప్పుకొచ్చారు. ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా పత్తి రైతులకు 15 నుండి 20% వరకు తేమ శాతం సడలింపు ఇవ్వాలని అనిల్ జాధవ్ డిమాండ్ చేశారు. మద్దతు ధరతో పాటు తేమ శాతం కూడా పెంచేంత వరకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోరాడుతానని అన్నారు. సీసీఐ అధికారులు కచ్చితంగా రైతుల పక్షాన ఆలోచించాలని అన్నారు.

## మీ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం ... మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి.

**తలమడుగు నవంబర్ 9 సూర్య మేజర్ న్యూస్:**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉండం గ్రామానికి చెందిన దేవల్ల శంకరమ్మ అనే మహిళకు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిఆదుకుంటామని ధైర్యం చెప్పారు. మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డితోపాటు ఆయన వెంట రామచందర్ దేశముఖ్ పోతయ్య మాజీ సర్పంచ్ లక్ష్మన్న మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ రఫిక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అశోక్ ప్రవీణ్ రెడ్డి నారాయణ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
ఆదివారం 10 నవంబర్ 2024

## సమగ్ర సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఆసిఫాబాద్ ,09 నవంబర్ ,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా జిల్లాలో శనివారం ప్రారంభమైన కుటుంబాల ప్రశ్నావళి సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని వార్డు నెంబర్ 15 నిర్వహిస్తున్న సర్వే తీరును జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే లక్ష్యాన్ని నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్లపై ఉంటుందన్నారు. నిర్దేశించిన ఫారంలో ఇచ్చిన ప్రతి అంశాన్ని ప్రజల వద్ద నుండి సేకరించాలని సూచించారు.




అందుబాటులో లేని వారి దగ్గరికి మరోసారి వెళ్లాలని అంతేగాని ఏ ఇంటిని కూడా వదిలిపెట్టకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను తీవ్రంగా వేధిస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసే విధంగా పోరాడుతాం

### - ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు

**జన్నారం, నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో లక్షలాదిమంది ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్రంగా వేధిస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని సాధించడమే నా ధ్యేయమని సిపిఎస్ ఉపాధ్యాయ అధ్యాపక ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా




శనివారం జన్నారం మండలం కవ్వాల్ ఆశ్రమ పాఠశాలలో ఎ లం వ ృ ం ు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ సిపిఎస్ విధానం అనేది ఉద్యోగుల భవిష్యత్తును అంధకారం చేస్తుందన్నారు. ఈ విధానం రద్దు చేయడానికి అందరితో కలిసి పోరాడి సాధించుకోవడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఉపాధ్యాయ శాసనమండలి బరిలో తాను నిలువబోతున్నట్లు తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ చందర్, ఉపాధ్యాయులు కస్తూరి శ్రీకాంత్, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**జన్నారం, నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ మేజర్ పంచాయతీ పరిధిలో నివాసముంటున్న నిరుపేద యువతికి పెళ్లి ఖర్చుల కోసం మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ సహాయం అందించి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. జన్నారం మండలం పొనకల్ మేజర్ పంచాయతీలో నివాసం ఉంటున్న మేకల శివాని వారి తల్లిదండ్రులు మేకల రమేష్ – లక్ష్మి పరమపదించారని, తనకు ఈనెల 17న పెళ్లి ఉందని తెలుసుకున్న జన్నారం మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ వారి ఇంటికి వెళ్లి ఆ అమ్మాయికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇలా ఎంతోమంది అనాధలకు తాను చేదోడుగా నిల్చుంటున్నారని ఆ వీధిలో పలువురు చర్చించుకుంటున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తన ధ్యేయమని ఇలాంటి వారికి సహాయం అందిస్తే మనకు 100 జన్మల పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు. ఆయన వెంట ఎంపీపీ మాదాడి సరోజనా రవీందర్ రావు, దుమాళ్ల రమేష్, ప్రశాంత్,మర్రిపెల్లి శేఖర్ , రాజ్ కుమార్, శివ, పలువురు ఉన్నారు.



### అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు

## ఓటరు జాబితాలో నమోదు చేయాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,09 నవంబర్ ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో 18 సంవత్సరాల వయసు నుండి అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడ లో





గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మంచిర్యాల మండల తహసిల్దార్ తో కలిసి సందర్శించి ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరి పేరు, వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని, నూతన ఓటరు నమోదు కొరకు అభ్యర్థులు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు వివరాల నమోదు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్బిడ్ గ్రామానికి నిధులు మంజూరు

### - ప్రొసీడింగ్ కాపీని అందజేసిన నారాయణ రావు పటేల్

**ముధోల్, నవంబర్ 9,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామానికి సిసి రోడ్డులు, డ్రైనేజీ నిర్మాణం కోసం 20 లక్షలు మంజూరు అయ్యాయని ముధోల్



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ రావుల గంగారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు సీతక్క ఆదేశానుసారం ఎడ్బిడ్ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి మల్లన్న టెంపుల్ వరకు 11 లక్షల సిసి రోడ్డు, డ్రైనేజీ కొరకు 9 లక్షలు మంజురైన ప్రొసిడింగ్ లెటర్ ను ముధోల్ తాలూకా మాజీ ఎమ్మెల్యే, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భోస్లే నారాయణ్ రావు పటేల్ ప్రొసీడింగ్ కాపీని ముదోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్బిడ్ గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని మంచిర్యాల పట్టణం చున్నంబట్టి వాడ–సాయి కుంట ప్రాంతంలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో

## వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

### - కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

**ఆసిఫాబాద్( కాగజ్‌నగర్), 9 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయినందున కుటుంబ సభ్యుల సర్వే లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని





రైల్వే స్టేషన్ ఏరియా, గౌతమి నగర్ లలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయినందున కుటుంబ సభ్యుల సర్వే కార్యక్రమం కొనసాగుతుందని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలో పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పనిచేయాలని తెలిపారు.అనంతరం ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల బాల భారతి ఉన్నత పాఠశాల, ఎక్సెల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని సందర్శించారు. 18 సంవత్సరాల వయసు నిండిన అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియను భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మండల తహసిల్దార్ కిరణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటకు కొమ్మ తెగులు

### ... ఆవేదన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

**లోకేశ్వరం,నవంబర్ 09,సూర్య మేజర్ న్యూస్**



ఈ సంవత్సరం మిర్చి పంటకు క్వింటాల్ కు ధర రూ.15,000 నుంచి రూ.20,000 వరకు ఉన్న కూడా పంటలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఎక్కడ చూసినా మిర్చి పంటకు కొమ్మ తెగులు సోకిందని,ఎన్ని రకాల ఎరువులు పిచికారి చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంట సాగులో చేసిన కష్టమంతా వృథా అయిందని వాపోయారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

### -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**నిర్మల్ నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి సమగ్ర కుటుంబ సర్వేపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి ఉప ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వేకు తీసుకుంటున్న చర్యలపై అధికారులు, కలెక్టర్ లతో చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లును, ఎన్యూమరేటర్లు ను ఉప ముఖ్య మంత్రి అభినందించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియతో యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నదని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియలో ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఆయా మంత్రులు, ఎమ్మెల్యేలు భాగస్వాములు అయ్యేలా ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సమాచారం సేకరణ వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని ప్రతి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామ, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు సర్వే ప్రక్రియ ను నిరంతరం పరిశీలిస్తూ సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు.

అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, సర్వే కు ముందు రోజు గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలాని కలెక్టర్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి డిఆర్ఓ రత్నాకళ్యాణి, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శంకర్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, ఏడి సర్వే, లాండ్ రికార్డ్ రాథోడ్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్లు ఖమర్ అహ్మద్, రాజేష్ కుమార్, మనోహర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాలనీలను కమ్మేసిన పొగ

### శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు


**శ్రీరాంపూర్, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణంలోని ఆర్కే పై కాలనీలో శనివారం సాయంత్రం డంపింగ్ యార్డ్‌లోని చెత్త తగలబడడంతో,దాని నుండి దుర్వాసనతో



కూడిన దట్టమైన పొగలు ఆర్కే పై కాలనీ,సిసిసి టౌన్షిప్,సుందరయ్య కాలనీ, న్యూ నాగార్జున కాలనీ, నస్పూర్ కాలనీలలో పొగ కమ్మయ్యడంతో,చిన్నారులు,వృద్ధులు,శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తరచూ ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుండడంతో,కాలనీవాసులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.గతంలో కూడా శ్వాస ఆడక ఒకరిద్దరూ మృతి చెందినట్లు ఆరోపణలు సైతం ఉన్నాయి. ఓవైపు చలి తీవ్రత, మరోవైపు దుర్వాసనతో కూడిన పొగను, పీల్చుకోవడం వలన కార్మికుల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడే అవకాశం ఉందని కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు,వెంటనే స్పందించి,మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పైపులు దొంగలించిన వారిపై కేసు నమోదు రిమాండ్



**కెరమెరి,నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

గత నెల 12న మండలంలోని గోయగం గ్రామానికి చెందిన నాగోసి సత్తయ్య మహల్ని జానకిరామ్ పత్తి చేనుండి 45 వ్యవసాయ పైపులు దొంగలించబడ్డాయని ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు పై దర్యాప్తు చేయగా పైపులు దొంగలించింది గోయగం గ్రామానికి చెందిన గాయత్రి తిరుపతి కెరమెరి గ్రామానికి చెందిన వాడే సుందరాలను గుర్తించి కేసు నమోదు చేసి పైపు పైపులను స్వాధీన [illegible] ని నిందితులనుసిర్పూర్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి వారికి 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్సై గుంపుల విజయ్ తెలిపారు.

## హైకోర్టు న్యాయమూర్తిని పరామర్శించిన నిర్మల్ నాయకులు

**నిర్మల్ నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సతీమణి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి తండ్రి జువ్వాడి సూర్యారావు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. నిర్మల్ కు చెందిన వ్యాపారస్తులు, న్యాయవాదులు, వివిధ పార్టీల నాయకులు, పలువురు పాత్రికేయులు శనివారం తిమ్మాపూర్ గ్రామంలో పరామర్శించారు. సూర్యారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.




### సమగ్ర సర్వే పరిశీలించిన

## మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత

**బెల్లంపల్లి, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని పదవ వార్డులో చేపట్టిన సమగ్ర ఆర్థిక,



కుల గణన సర్వేను శనివారం బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సమాచార సేకరణ సర్వేలో పాల్గొని వార్డుకు సంబంధించిన లబ్ధిదారులు వారికి సంబంధించినటువంటి సమాచారాన్ని పూర్తిగా వివరించాలని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొక్కెర చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సూపర్వైజర్ రాజేశ్వరి, పదో వాడు ఆర్ పి కృష్ణవేణి, శ్రావణ్, రాంబాబు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

### బెల్లంపల్లిలో లక్ష దీపోత్సవం

## పనులు ప్రారంభం



**బెల్లంపల్లి, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 మైదానంలో శనివారం లక్ష దీపోత్సవం పనులను మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత ప్రారంభించారు. ఈనెల 11న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా లక్ష దీపోత్సవం కార్యక్రమం చేపట్టనున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా నెంబర్ 2 మైదానంలో పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, ఏసీపీ రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, నాయకులు దావ రమేష్, మునిమంద రమేష్, దెబ్బటి రమేష్, భూపెల్లి రాజేశ్వర్, చిట్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే సిబ్బందికి సహకరించండి

**బెల్లంపల్లి, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

సర్వే సిబ్బందికి వార్డు ప్రజలు సహకరించాలని పదహారో వార్డు కౌన్సిలర్ ఎలిగేటి సుజాత శ్రీనివాస్ కోరారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలో 16వ వార్డులో చేపట్టిన సామజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సమాచార సేకరణ సర్వేలో వార్డు ప్రజలు పాల్గొని సర్వే అధికారులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సబ్బని రాజనర్సు, ఎలిగేటి లక్ష్మీనారాయణ, ఎన్యూమరేటర్ వసుంధర, ఆర్ పి అరుణ పాల్గొన్నారు.



# దామాషా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి

## - బీసీల సంక్షేమానికి కుల గణన చేపట్టాలి
## - సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**మందమర్రి, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్.**

దేశంలోని అన్ని రాష్ట్రాలను నామమాత్రం చేసి మొత్తం అధికారాలను కేంద్రీకృతం చేసేందుకు దేశ వ్యాప్తంగా ఒకేసారి జమిలి ఎన్నికలను నిర్వహించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని, అది నియంతృత్వ విధానాలకు దారి తీస్తుంది తప్ప అది ప్రజాస్వామ్యం కాదని అందుకు సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నామని, దామాషా పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం సిపిఐఎం జిల్లా మహాసభల ముగింపు




కార్యక్రమానికి విచ్చేసిన తమ్మినేనికి సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి వద్ద ఘన స్వాగతం పలికి, మందమర్రి పట్టణంలోని సీఈఆర్ క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ మతం, డబ్బు ప్రాతిపదికన ఎన్నికలు జరిగే పద్ధతిని తీసుకురావాలని కేంద్రం యోచిస్తుందని, దీనికి భిన్నంగా దామాషా పద్ధతిలో ఎన్నికలు జరగాలని కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను అమలు చేయకుండా హైడ్రా పేరుతో దారిమళ్లించే రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. భారత దేశం కులాల వ్యవస్థగా ఉందని, వీరిలో అత్యధిక సంఖ్యాకులుగా ఉన్నటువంటి బీసీ కులాలకు ఎలాంటి సౌకర్యాలు, రిజర్వేషన్లు సంపదలో వాటాన్ని అనుభవించే అవకాశం లేకుండా పోతుందని, వారి రిజర్వేషన్ల గురించి ఉద్యోగ అవకాశాల గురించి చదువుల్లో స్థానాలు గురించి శాస్త్రీయంగా చర్చ జరగాలని, అందుకోసం జనాభాలో కుల ఘనన జరగాలని డిమాండ్ చేశారు. హైడ్రా కు తాము వ్యతిరేకం కాదని చెరువులు, కుంటలు, నాలాలు అక్రమణ గురైన వాటిని తొలగించడం హర్షణీయమని, కేవలం ఒకటి రెండు పెద్ద కన్వెన్షన్లు కూల్చేసి, పేద మధ్యతరగతి కుటుంబాల ఇండ్లను ధ్వంసం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ళ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం, అధికారుల పైన ఏమైనా చర్యలు తీసుకున్నారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అదేవిధంగా మూసి సుందరీకరణ, ప్రక్షాళన చేస్తామని




ప్రభుత్వం చెప్పడం మంచిదే అయినప్పటికీ మూసిలో కాలుష్యాన్ని కలిపే కంపెనీలపైన ఎలాంటి చర్యలు చేపట్టకుండా ప్రక్షాళన ఎలా సాధ్యం అవుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మూసి చుట్టూ పేద ప్రజలు కట్టుకున్న 15 వేల ఇళ్లను కూలగొట్టి వాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పడం మంచిదే కానీ ముందు అక్కడ ఉన్న పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చిన తర్వాతనే ప్రక్షాళన పనులు ప్రారంభించాలని అన్నారు. రామగుండం అడవిలో 12 లక్షల చెట్లను నరికి అక్కడ నావి కారిడార్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెబుతుందని, నావి కారిడార్ ఏర్పాటు చేయాల్సిందేనని, మిగతా ప్రదేశాల్లో ఎక్కడ ప్రభుత్వ భూములు దొరకడం లేనట్లు అడవిలోని చెట్లను నరికి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. గ్రూప్ 1పరీక్షల్లో కూడా ప్రభుత్వం అనాలోచితంగా ముందుకు వెళ్తుందని ఆక్షేపించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి పక్షాలతో మాట్లాడి సలహాలు సూచనలు తీసుకుంటామని చెప్పినప్పటికి ఇప్పటివరకు ప్రతిపక్షాలతో మాట్లాడలేదని విమర్శించారు. అత్యధిక సంఖ్యలో ఉన్నటువంటి బీసీ కులాలకు ఎలాంటి సౌకర్యాలు, రిజర్వేషన్లు సంపదలో వాటా నిర్వహించే అవకాశం లేకుండా పోతోందని, రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని కాళేశ్వరం ముప్పు నీటి సమస్యకు పరిష్కారం చూపాలనీ, శ్రావణ పల్లి బొగ్గు బావులను సింగరేణికే ఇవ్వాలనీ, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వడంతో పాటు అటవీ అధికారుల వేధింపులు అరికట్టాలని, సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, స్కీం వర్కర్లు, సింగరేణి కాంట్రాక్టు, అసంఘటిత రంగ కార్మికులకు 73వ షెడ్యూల్ ఎంప్లాయిస్ జీవోలను గెజిట్ చేసి అమలు చేయాలనీ కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత, పెన్షన్, ప్రమాద బీమా తదిత సౌకర్యాలు కల్పించాలనీ డిమాండ్ చేశారు. ప్రజా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జీ రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు పైల్ల ఆశయ్య, భూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు గోమాస అశోక్, దూలం శ్రీనివాస్ గౌడ్, దుంపల రంజిత్, బోడెంకి చందు, సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేపై వివిధ శాఖల అధికారులతో చర్చించడం జరిగిందని, ఈ సర్వే పూర్తిగా ప్రశాంతంగా చేపడుతున్నదని, సర్వే ఆధారంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయబడతాయని, కావున సర్వేలో ప్రజలందరూ స్వచ్ఛందంగా



భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కొన్ని గ్రామాలలో సర్వేను బహిష్కరించడం సరికాదని, జిల్లాలో వివిధ కారణాలతో సర్వేను బహిష్కరించిన, అడ్డుకునే ప్రయత్నం చేసిన సంబంధిత వారిపై చర్యలు కఠిన ఉంటాయని కలెక్టర్ తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, సర్వే పై ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా ప్రజలందరూ సర్వేలో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. సర్వే నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి వివిధ వర్గాల వారు అభినందనలు తెలియజేస్తూ ఈ సర్వే ను తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే హౌస్ లిస్టింగ్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. సర్వేపై ఎటువంటి సందేహాలున్నా క్షేత్రస్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దారులు, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వేకు సహకరిస్తున్న ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలుపుతూ, ఎన్యుమరేటర్లకు, సర్వే సిబ్బందికి సరైన సమాచారం అందించి సహకరించాలని ప్రజలను కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర సర్వేలో ప్రజలు అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని కోరారు. ప్రజావాణి రద్దు చేయడంతో ప్రజలెవరూ సోమవారం కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని, సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారికి ఘనంగా సన్మానం

**మందమర్రి, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్.**

ఏరియాలోని ఆర్కేపి ఓసిలో ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహించి ఇల్లందు ఏరియాకు బదిలీపై వెళుతున్న గోవిందరావును ఘనంగా సన్మానించారు. శనివారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉన్నత అధికారులతో కలిసి ఇన్చార్జి జిఎం రాందాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్కేపి ఓసిపిలో ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ కార్మిక మన్ననలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా డీజీఎంలు, హెచ్ఓడి లు, ఏజెంట్లు, జిఎం కార్యాలయ అధికారులు, గనుల అధికారులు, డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.




# కొత్త పంథాలో సైబర్ నేరగాళ్ల వల... చిక్కితే విల విల.

## - మందమర్రి ఎస్సై రాజశేఖర్

**మందమర్రి, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్.**

సాంకేతికతను ఆధారంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజల నుంచి నగదును దోచుకునేందుకు ఎప్పటికప్పుడు వారి పంతాను మార్చుకుంటున్నారని, జీవితాంతం కష్టపడి సంపాదించిన సొమ్మును సరికొత్త మోసాలతో చిటికెలో కొట్టేస్తున్నారని, మీ మొబైల్ వాట్సప్ లకు వచ్చే గుర్తుతెలియని ఏపీకే అప్లికేషన్లను క్లిక్ చేయడం వల్ల సైబర్ నేరస్తుల వలలో చిక్కుకునే అవకాశం ఉందని, ఎటువంటి లింక్స్ పై క్లిక్ చేయవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మందమర్రి ఎస్సై రాజశేఖర్ సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని సండ్రోన్ పల్లి గ్రామానికి చెందిన మాసినేని రాజేందర్ అనే వ్యక్తి వాట్సాప్ కి



అక్టోబర్ 9వ తారీఖున ఒక ఏపీకే ఫైల్ రాగా, అతను చూసుకోకుండా క్లిక్ చేయడంతో తన మొబైల్ పై అతను నియంత్రణ కోల్పోయి, అతనికి తెలియకుండానే తన బ్యాంక్ అకౌంట్ నుండి 50 వేల రూపాయలు కోల్పోయినట్లుగా అతనికి మెసేజ్ రాగా, వెంటనే అతను సైబర్ మోసానికి గురైనట్టు గ్రహించి, 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తన ఫిర్యాదును నమోదు చేసుకున్నాడని, అట్టి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఫోన్ వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో కష్టాలు కూడా అంతే స్థాయిలో ఉన్నాయని, ఇంటి వద్దనే ఉంటూ లక్షలు సంపాదించండి అంటూ వచ్చే లింకులను క్లిక్ చేస్తే చాలు అవే కొంపముంచుతున్నాయని, సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టిస్తూ లక్షల్లో డబ్బును కాజేస్తున్నారని, అత్యాశకు పోయి వాటిని క్లిక్ చేయ వద్దని మందమరి ఎస్సై రాజశేఖర్ సూచించారు.